అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 14 మే 2026 పేజీలు : 04

- బత్తలపల్లిలో ఆర్డిటి ఆసుపత్రి సందర్శన
- అనంతపురం అర్బన్‌లో టిడిపి కార్యకర్తల సమావేశం
- రాత్రికి అనంతలోనే బస
- అనంత అర్బన్‌లో టిడిపి గ్రూపు రాజకీయాలకు నారాలోకేష్ చెక్ పెట్టేనా..?

# నేడు అనంతకు మంత్రి నారాలోకేష్ రాక





మంత్రి నారాలోకేష్,ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ , ఆర్డిటి ముఖ్యులు అన్నేఫెర్రర్‌తో మాంఛో ఫెర్రర్



ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్సును ఇప్పించాలని చంద్రబాబును కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు (ఫైల్‌ఫోటో)

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ గురువారం శ్రీ సత్యసాయి జిల్లా, అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి బత్తలపల్లిలో నిర్వహిస్తున్న ఆసుపత్రిని నారాలోకేష్ సందర్శించడంతోపాటు ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ దంపతులను సన్మానించనున్నారు. ఆర్డిటికి విదేశీ సంస్థల నిధులు వచ్చే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఎఫ్‌సిఆర్ఏ లైసెన్స్ మంజూరుకు మంత్రి నారాలోకేష్ ఇతర టిడిపి ముఖ్యులు గట్టి ప్రయత్నం చేసిన నేపథ్యంలో నారాలోకేష్ జిల్లా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశంలో కూడా నారాలోకేష్ పాల్గొంటున్నారు. గ్రూపు రాజకీయాలతో సతమతమయ్యే టిడిపి అర్బన్ నియోజకవర్గంలో నారాలోకేష్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మంత్రి నారాలోకేష్ ప్రత్యేక హెలీ క్యాప్టర్‌లో పుట్టపర్తి విమానాశ్రయానికి గురువారం సాయంత్రం 4:00 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ఆర్డిటి ఆసుపత్రిని సందర్శిస్తారు. ఆ తర్వాత మీడియా సమావేశంలో పాల్గొంటారు. తదనంతరం అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలో గురువారం రాత్రి 7:30 నుంచి అనంతపురం అర్బన్ నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాలోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ధర్మవరంలోనూ, బత్తలపల్లిలోనూ భారీఎత్తున ఫ్లెక్సీలు, బ్యానర్లను టిడిపి కార్యకర్తలు, నాయకులు ఏర్పాటు చేశారు. దర్మవరం నియోజకవర్గంలో ఘనంగా నారాలోకేష్‌కు స్వాగతం పలికేందుకు టిడిపి వర్గీయులు సన్నాహాలు చేస్తున్నారు. అదే సమయంలో అనంతపురం అర్బన్‌లో నారాలోకేష్ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నేతృత్వంలో సన్నాహాలు చేస్తున్నారు. ఎలాగైనా అనంత అర్బన్‌లో నారాలోకేష్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి భారీ సన్నాహాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గురువారం జరగబోయే టిడిపి కార్యకర్తల సమావేశంలో మంత్రి నారాలోకేష్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తి కరంగా ఉంది. అనంతపురం అర్బన్‌లో టిడిపిలో గ్రూపు రాజకీయాలు ఉన్నాయి. అసమ్మతి రోజు ఎక్కువగా ఉంది. నాయకులు ఎవరికి వారే.. యమునా తీరు అన్నట్లు ఉన్నారు. గత శాసనసభ ఎన్నికలు ముగిశాక, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి వర్గాల మధ్య సాన్నిహిత్యం లేదు. ప్రభాకర్ చౌదరి వర్గీయులను, మద్దతు దారులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రోత్సహించడం లేదని, నామినేటెడ్ పదవులకు సిఫార్సు చేయడం లేదని, చౌదరి వర్గంలో అసంతృప్తి ఉంది. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తనపై కావాలని మిగతా 4 లో...

# ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏ డి ఏ) యుద్ధ రక్షణ తయారీ కంపెనీ ఏర్పాటు గొప్ప వరం

- సత్యసాయి జిల్లాకు వరప్రసాదం - డ్రోన్ సిటీ ఏపీ" క్రింద 8 కంపెనీలకు ఎంఓయూలు

- సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వెల్లడి



కలెక్టరేట్ నందు వివరాలు వెల్లడిస్తున్న సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యేలు పల్లె సింధూరరెడ్డి, ఎం. ఎస్. రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

**శ్రీ సత్య సాయి జిల్లా, మే 13, ప్రభాతవార్త ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశరక్షణ రంగంలో కీలక కేంద్రంగా ఎదగబోతోందని సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన ఏర్పాట్లపై వారు జిల్లా కలెక్టరేట్లో, పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో లక్ష కోట్ల రూపాయల వ్యయంతో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏ డి ఏ) ఆధ్వర్యంలో ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు కానుండడం జిల్లాకు గొప్ప వరప్రసాదమని పేర్కొన్నారు. ఈనెల 15న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏ ఎం సి ఏ) ప్రాజెక్టుతో పాటు ఐదు ప్రముఖ రక్షణ తయారీ సంస్థలకు శంకుస్థాపన జరగనుందని వెల్లడించారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మరో ఎనిమిది డ్రోన్ తయారీ కంపెనీలతో ఎంఓయూలు కుదరనున్నాయని తెలిపారు. ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్ మిగతా 4 లో...
















# "ప్రభుత్వ బడుల్లోనే బంగారు భవిష్యత్తు"

- ప్రతి చిన్నారి చదువే రాష్ట్ర అభివృద్ధికి పునాది" - బడిపిలుస్తోంది కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపు




ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బడి పిలుస్తోంది ర్యాలీ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు , బడి పిలుస్తోంది కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మే 13 ప్రభాతవార్త:**

ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిద్దాం... బాలల భవిష్యత్తుకు బాటలు వేద్దాం" అనే సందేశంతో నిర్వహించిన బడిపిలుస్తోంది కార్యక్రమం కళ్యాణదుర్గంలో విద్యా ఉత్సాహాన్ని నింపింది. పట్టణంలోని 7వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింద న్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు, బోధన ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. బడిపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 20 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ పొందడం ఆనందకర విషయమని తెలిపారు. "ప్రభుత్వ బడులు అంటే వెనుకబాటు అన్న భావన తొలగి పోయిందని, నేడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రయివేట్ పాఠశాలల కు దీటుగా ప్రతిభ కనబరుస్తున్నారు" అని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్, నాణ్యమైన యూనిఫారాలు, పుస్తకాలు, బ్యాగులు, షూస్, సాక్స్, బెల్ట్, మధ్యాహ్న భోజన పథకం, "తల్లికి వందనం" వంటి పథకాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచుతున్నాయని వివరించారు. అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువులో మరింత ముందుకు రావాలని లక్ష్యంగా ఎస్సార్సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 9వ, 10వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థులకు వచ్చే మూడు నెలల్లో ఉచిత సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సైకిళ్లు విద్యార్థుల పాఠశాల, కళాశాల ప్రయాణాన్ని సులభతరం చేసి చదువుపై మరింత దృష్టి పెట్టేలా చేస్తాయని చెప్పారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెరగడం ప్రభుత్వ విద్యా సంస్కరణలకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రసాద్‌బాబు, సర్వశిక్షా అభియాన్ పీడీ శైలజ, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో 650 ఎకరాల్లో ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ కేంద్రం

- లక్ష కోట్ల భారీ డిజైన్స్ ప్రాజెక్టు వేలాదిమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న పుట్టపర్తి ఎమ్మె ల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు

**పుట్టపర్తి టౌన్, మే 13, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా పుట్టపర్తి దేశ రక్షణ రంగంలో కీలక కేంద్రంగా అవతరించబో తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలో 650 ఎకరాల్లో రూ. లక్ష కోట్ల వ్యయం తో ఫిఫ్త్ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు ఏర్పాటు కావడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సత్యసాయి బాబా ఆశీస్సు లతోభారత రక్షణరంగానికి చెందిన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సత్యసాయి జిల్లాకు రావడం ప్రజలకు గర్వకారణమని తెలిపారు. ఈప్రాజెక్టుద్వారా వేలాదిమందియువతకు ప్రత్యక్ష, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అంతేకాకుండా ఆమడగూరు మండలంలో 5 వేల మెగావాట్ల సామర్థ ంతో రూ.51 వేల కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న రిలయన్స్ సోలార్‌పవర్‌ప్రాజెక్టు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి కొత్తఊపు తీసుకురానుందని అన్నారు. రాష్ట్రానికి భారీ పరిశ్రమలు తీసుకురావడంలో కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈనెల 15న పుట్టపర్తిలో జరగనున్న యుద్ధ విమానాల తయారీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సీఎం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, జిల్లా అధికారులు బుధవారం పరిశీలించారు.

# బాధ్యతలు చేపట్టిన జడ్పీ సిఇఓ విజయలక్ష్మి

**అనంతపురం సిటీ, మే 13 ప్రభాతవార్త**

జడ్పీ సీఈఓగా విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సిఇఓ బదిలీపై వెళ్లిన పదోన్నతిపై విజయలక్ష్మిని సిఇఓగా నియమించారు. బుధవారం ఆమె కార్యాలయానికి చేరుకోగా ఇన్‌చార్జ్ డిప్యూటీ సీఈఓ మల్లికార్జున ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. తన ఛాంబర్‌లో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, నియాజ్, లెక్కల శ్రీనివాసులు, ముత్యాలరెడ్డి, నందకిషోర్, ఫణీంద్రలతోపాటు కార్యాలయ సిబ్బంది ఆమెను సన్మానించారు. అనంతరం ఆమె కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి ప్రతి ఉద్యోగి నిబద్దతతో పని చేయాలని ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేలా చూడాలని, ఫైళ్లు పెండింగ్‌లో ఉంచ వద్దని సూచించారు.



జడ్పీ సిఇఓకు బొకేను అందిస్తున్న సిబ్బంది

# రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ మంత్రి పుట్టపర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పి



సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, ఎస్పీ అంకిత, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ అధికారులు దృశ్యం

**పుట్టపర్తి, మే 13, ప్రభాతవార్త**

ఈనెల15న ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లు పుట్టపర్తి పర్యటించనున్న దృష్ట్యా సభవిజయవంతంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లాకలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం పరిశీలించారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయం, సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎఎస్పీ అంకిత, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన ఘనత నారా లోకేష్‌దే

రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ను ఎమ్మెల్యేని చేశారు -ఎమ్మెల్యే దగ్గుబాటి

**అనంతపురం క్రైమ్ మే 13 ప్రభాతవార్త**

జిల్లాకు జీవనాడి లాంటి ఆర్డీటీ సంస్థకు గత వైసీపీ ప్రభుత్వంలో ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ ఆగిపోయిందని, అలాంటిది నారా లోకేష్ కృషి ఫలితం వల్లే ఆర్డిటికీ జీవం పోసినట్లు అయిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక శ్రీ నగర్ కాలనిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరవు సీమకు అంతర్జాతీయ సంస్థ కియాను తీసుకొచ్చిన ఘనత.. అదే కరవు సీమలో రేపు యుద్ధవిమానాల తయారీ పరిశ్రమను తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇది సీబీఎన్ బ్రాండ్ కు.. మంత్రి నారా లోకేష్ కృషికి నిదర్శనమన్నారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి గల్లా టౌన్ షిప్ లో టిడిపి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రి లోకేష్ రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు. గురువారం పుట్టపర్తికి ప్రత్యేక హెలికాప్టర్ లో చేరుకుని అక్కడి నుంచి బత్తలపల్లికు వచ్చి ఆర్డీటీ ఆసుపత్రిని సందర్శిస్తారన్నారు. ఆ తర్వాత సాయంత్రం 7గంటలకు శ్రీనగర్ కాలనీలో గల్లా టౌన్ షిప్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పాల్గొంటారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చాలాసార్లు అనంతపురం జిల్లాకు వచ్చినప్పటికీ ఈసారి పర్యటనకు చాలా ప్రత్యేకత ఉందన్నారు. వైసీపీ నాయకుల నిర్లక్ష్యం వలన ఆర్డీటీ సేవలు ఆగిపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. లక్షలాది మందికి సేవలందించే సంస్థ కార్యకలాపాలు ఆగకూడదని.. యవగళం పాదయాత్రలో మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని హోం మంత్రి అమిత్ షా తో పలుసార్లు సంప్రదింపులు జరిపారన్నారు. ఆ తర్వాత నారా లోకేష్ ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా ఆర్డీటీ గురించి ప్రత్యేకంగా మాట్లాడారన్నారు. ఆయన కృషి వలనే ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ అయిందన్నారు. అందుకే మంత్రి నారాలోకేష్ కు కృతజ్ఞతలు చెప్పడంతో.. అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో జిల్లాకు వస్తున్న తరుణంలో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ క్యాడర్ మొత్తం సిద్ధంగా ఉందన్నారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ని ఎమ్మెల్యేని చేశారుఒక సామాన్య రైతు కుటుంబం, బండమీదపల్లి గ్రామం నుంచి వచ్చిన నన్ని ఎమ్మెల్యేగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి టీడీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా 23వేల మెజార్టీతో విజయాన్ని ఇచ్చారన్నారు. ఈ రెండేళ్లలో పార్టీ మరింత బలపడిందన్నారు. ఇంకా కార్యకర్తల్లో స్థైర్యం నింపడంతో పాటు భవిష్యత్ లో పార్టీ నిర్వహించబోయే కార్యక్రమాల గురించి మంత్రి లోకేష్ దిశా నిర్దేశ్యం చేసేందుకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో ఎలాంటి విబేధాలు లేవన్నారు. ఇక్కడ ఉన్నది ఒక్కటే పార్టీ, ఒక్కటే కుటుంబం అన్నారు. వివాదాలకు, విబేధాలకు అవకాశం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.సూపర్ సిక్స్ అమలు దగ్గర నుంచి యుద్ధవిమానాల వరకుగత ఐదేళ్ల జగన్ రెడ్డి మిగతా 4 లో...



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ దగ్గుబాటి

## వేధింపులతోనే ఆత్మహత్యాయత్నం

### వైసిపి ఆధ్వర్యంలో ధర్నా




ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

హిందూపురం 13 ప్రభాతవార్త

ఏపీలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, కర్నూలు సిటీ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు బాలు పై కక్షగట్టి అక్రమ కేసులు పెట్టడంతో తీవ్ర మనోవేదన గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దీపికా వేణురెడ్డి ఆధ్వర్యంలో పట్టణ యువజన విభాగం నేతృత్వంలో మనోజ్ మింటూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బుధవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో వైసిపి శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రెడ్ బుక్ రాజ్యాంగం నశించాలి, పోలీసుల వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివిస్టుల పై రెడ్ బుక్ రాజ్యాంగం అక్రమ కేసులు బనాయించి వారికి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ, మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, మీరు నేడు నాటిన విత్తనం రేపు చెట్టుగా మారి అది మీకే రివర్స్ తగులుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శి ఫారూక్, శ్రీనివాస్ రెడ్డి, శబరీష్ రెడ్డి, ప్రణయ్ రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## జీవన నైపుణ్యం ఆరోగ్యం మెళకువలపై అవగాహన

డి.హిరెహాళ్ మే 13 ప్రభాతవార్త



కిషోర్ బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఎంఎల్ హెచ్ పి

జీవన నైపుణ్యం ఆరోగ్యం మెలకువలు తదితర అంశాలపై కిషోర్ బాలికలకు ఎం ఎల్ హెచ్ పి జోహారి అవగాహన కల్పించారు. బుధవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని 7వ అంగన్వాడీ కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి ఆరోగ్య కార్యకర్త రేఖ, అంగన్వాడీ కార్యకర్త భాగ్యవతి బాయి, ఆశా కార్యకర్త పద్మావతి లతో కలిసి వేసవి సెలవుల శిక్షణలో భాగంగ కిషోర్ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆమె జీవన నైపుణ్యం విషయమై స్వీయ సూచనలు, ఆరోగ్యంపై మళకువలు, అనీమియా, చట్టాలపై అవగాహన వాటి యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఆర్థిక నిర్వహణ, విద్య, జీవన ప్రమాణంపై మార్గ దర్శకత్వం, స్మార్ట్ ఫోన్ వినియోగం వల్ల సంభవించే లాభనష్టాలు, బాల్యవివాహాలతో సంభవించే అనర్థాలు, పోషక ఆహార లోపం నివారణ తదితర అంశాలపై ఆమె కిషోర్ బాలికలకు పలు సూచనలు చేశారు.

## ప్రభుత్వ బడుల్లో ప్రవేశాల కోసం వినూత్న ప్రచారం

### బడి పిలుస్తోంది ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన డిఈఓ ప్రసాద్ బాబు



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు

కంబదూరు, మే 13, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచి, విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కంబదూరు మండల విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో"బడి పిలుస్తోంది" అనే నినాదంతో ప్రభుత్వ బడుల ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథ వాహనాన్ని బుధవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం నందు అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కంబదూరు మండలం ప్రథమ స్థానం సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ప్రధాన కారణమని పేర్కొన్నారు.మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ప్రచార రథం తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలలో సాధించిన పదో తరగతి ఫలితాలు, విద్యా ప్రమాణాల గురించి ప్రజలకు వివరించనుంది. అలాగే ప్రభుత్వ బడుల్లో విద్యార్థులనుచేర్పించేందుకు తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడంతో పాటు, విద్యార్థుల వయస్సు ఆధారంగా అక్కడికక్కడే ప్రవేశాలు కల్పించే సౌకర్యం కూడా ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉంటుందని మండల విద్యాశాఖాధికారులు ఉమాపతి, మదన్ మోహన్ తెలిపారు. అనంతరం జిల్లా విద్యాధికారి ప్రసాద్ బాబు ను విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బాలకిషన్ , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.2,500 జరిమానా

పుట్టపర్తి, మే 13, ప్రభాతవార్త

ఓ దొంగతనం కేసులో పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ముద్దాయి బెస్తా మనోజ్ కుమార్కు ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, పుట్టపర్తి డీఎస్పీ జే. శివన్నారాయణస్వామి పర్యవేక్షణలో పుట్టపర్తి ఏపీపీ ఎన్. ప్రత్యూష, లైజనింగ్ ఆఫీసర్ సి ఐ ఇస్మాయిల్ , కొత్తచెరువు అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. రాజశేఖర్, కోర్టు కానిస్టేబుల్ ఎస్. చంద్రనాయక్ తదితరులు సమన్వయంతో సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరు పరచడంతో ముద్దాయికి శిక్ష ఖరారు చేస్తూ తీర్పు వెల్లడించారు. 09032017న కొత్తచెరువు టౌన్ నెహ్రూనగర్ ప్రాంతంలో ఫిర్యాదుదారు ఏ. సూర్యనారాయణ ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో, ముద్దాయి బెస్తా మనోజ్ కుమార్ ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి సుమారు 10 తులాల బంగారు ఆభరణాలు దొంగలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం.18/2017గా యు/ఎస్ 457, 380 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్కు పంపారు.ఈ కేసును పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు సీసీ నెం.454/2018గా విచారించి, సాక్ష్యాధారాలను పరిశీలించిన అనంతరం బుధవారం తీర్పు ఇచ్చింది.ముద్దాయికి శిక్ష పడే విధంగా వాదనలు వినిపించిన ఏపీపీ కుమారి ఎన్ ప్రత్యూష, సాక్షాదారాలను ప్రవేశపెట్టిన పోలీసు అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## శ్రీ లక్ష్మీనరసింహ రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్



రైస్ మిల్ ను ప్రారంభిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మే 13 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల టిడిపి అధ్యక్షుడు పాలబండ్ల శ్రీరాములు ఆహ్వానం మేరకు గుమ్మగట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ రైస్ మిల్లును ప్రారంభానికి స్థానిక శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు మరియు , ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్ దేవినేని ధర్మతేజ వారిని ఘ్నుగా శ్రీ రాములు స్వాగ తించారు అనంతరం రైస్ మిల్ ప్రా్రరభించి ఏం ఎల్ ఎ అమిలి నేని సురేంద్ర బాబును యస్ ఆర్ సి చేర్మెన్ రాజగోపాల్ గారిని కన్వీనర్ శ్రీరములు వారిని ఘన న్గా సత్కరిం చారు. ఈకార్యక్రమానికి భారీగా తెలుగుద్నేశ పార్టీ నాయకులు పార్టీకార్యకర్తలు విచ్చేసి ఆతి త్యాన్ని స్వీకరించారు.

## సైబర్ నెరగాళ్లపట్ల అప్రమత్తంగ ఉండాలి

డి.హిరెహాళ్ మే 13 ప్రభాతవార్త

సైబర్నెరగాళ్ళ మోసాలకు బలికాకుండా సైబర్మోసగాళ్లపట్ల అప్రమత్తం గా ఉండాల్సి న అవసరం ఎంతైనా ఉందని ఎస్ఐ గురుప్రసాద్రెడ్డి తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల మేరకు బుధవారం డి.హీరేహల్ మండలం గొడిసెలపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి సంఘం డబ్బులు మీ బ్యాంకు ఖాతాకు పడతాయని ఫోన్ చేసి లింక్ పంపించాము ఓపెన్ చేయమని నేరగాళ్ల తెలిపినట్లు ఎస్ఐ చెప్పారు. సైబర్ నెరగాళ్ళ చేతిలో మోసపోయిన బాధితుడు తన మొబైల్లో నేరగాళ్ల చెప్పిన లింకును ఓపెన్ చేయడంతో బాధితుడి ఖాతాను నుండి రూ.73,600లు నగదును సైబర్ నేరస్తులు కాజేసినట్లు ఎస్ఐతెలిపారు. ఈసందర్భంగ ఎస్ఐమాట్లాడుతు గుర్తుతెలియని వ్యక్తులు పంపిన లింకులను ఓపెన్ చేయడంతో ఆర్థికంగ నష్టపోవడం తప్పదని ప్రతి ఒక్కరు ఇది దృష్టిలో ఉంచుకొని సైబర్ నేరస్తులు చేసే ఫోన్ కాల్ కు స్పందించరాదని వారు అడిగిన సమాచారం అందించరాదని ఎస్ఐ తెలిపారు. సైబర్ నెరగాళ్ల వలలోపడి నష్టపోకుండ అప్రమత్తంగ ఉండాలని తెలుపుతు సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే 1930 నెంబర్ కు చరవాణి ద్వారా సమాచారం అందించాలని ఎస్ ఐ సూచించారు.

## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి



చట్టాలపై యువకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

డి.హిరెహాళ్ మే13 ప్రభాతవార్త

రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణ నష్టం జరగకుండ తమను తాము కాపాడుకోవడం ఎంతో అవసరమని ఎస్.ఐ.గురుప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి డి.హిరెహళ్ మండలం ఓబులాపురం గ్రామంలో ఎస్ఐ గ్రామ సభ ఏర్పాటుచేసి ప్రజలు, యువకులకు రోడ్డు భద్రత నియమాలు, పలు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ చట్టాలను తెలుసుకోవడం పాటించడం నిత్యజీవితంలో భాగంగ అలవర్చుకోవాలని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎస్ ఐ మాట్లాడుతు రోడ్డు భద్రత నియమాల్లో భాగంగ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనంపై ప్రయాణం కొనసాగించి తమ ప్రాణాలను రక్షించుకుని కుటుంబ సభ్యులకు జీవితాంతం తోడుగా ఉండాలని ఆయన సూచించారు. సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించి ప్రజలు ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకోరాదని, ఒకవేళ సైబర్ నేరాలకు బాధితులైనట్లయితే తక్షణం 1930 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని ఎస్.ఐ.సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరించుతున్నట్లయితే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని సూచిస్తూ బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను తెలిపి పిటసిఎస్ఓ చట్టం గురించి ఎస్ ఐ అవగాహన కల్పించారు.

## సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు వంటికాలుపై నిలబడి నిరసన...



వంటి కాలపై నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు..

కొత్తచెరువు మే 13 ప్రభాతవార్త

సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న సత్యసాయి వాటర్ సప్లైలో పనిచేస్తున్న కార్మికులు పలు డిమాండ్లపై నిరసన తెలుపుతూ కొత్తచెరువులో ని సత్యసాయి పంప్ హౌస్ వద్ద సమ్మె తొమ్మిదవ రోజు కొనసాగించడం జరిగింది ఐదు నెలల పైన వేతనాలు రాకపోవడం పలు డిమాండ్లపై సమ్మె నిర్వహించడం జరుగుతున్నది 9వ రోజు వంటి కాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు ఐదు నెలలు బకాయిలు వెంటనే చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు మహిళా సంఘం నాయకురాలు శ్రావణి మస్తాన్వలి గంగాధర్ బాబు జాన్ తదితరులు కార్మికులకు సంఘీభావం తెలిపారు.

## పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు

అమరాపురం మే 13 ప్రభాతవార్త



నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు దృశ్యం

మండలం పరిధి లోని అగ్రహారం గ్రామంలో మాజీ ఎంపిటిసి రాధాకృష్ణ సోదరుడు రమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో తెలుగు దేశం పార్టీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్ ఆ కుటుంబాన్ని బుధ వారం పరామర్శిం చారు.మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ సోదరుడు రమేష్ మరణించినట్లు తెలుసుకున్న సింగల్ విండో ప్రెసిడెంట్ మృతుడి భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు. టిఎన్టియుసి కార్యదర్శి మంజన్న, నాగేంద్ర రెడ్డి, బీసీ సెల్ కార్యదర్శి రామ్మూర్తి బుజ్జి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ఎమ్మెల్యే



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు, మే 13, ప్రభాతవార్త

కంబదూరు మండలం గుద్దెళ్ళ గ్రామంలో యాదవ సోదరుల కుల దైవమైన యల్లమ్మ దేవి ఆలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు బుధవారం విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని గ్రామ యాదవ సోదరులు ఎమ్మెల్యేను కలిసి సహాయం కోరగా, వెంటనే స్పందించిన ఆయన పనులు తిరిగి ప్రారంభించేందుకు తన స్వంత నిధుల నుంచి రూ.1 లక్షలను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, యాదవ సంఘ నాయకులు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## నారాలోకేష్ ధర్మవరం పర్యటన విజయవంతం కావాలని కోరుతూ బైక్ ర్యాలీలు.

### నేటి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం...!

ధర్మవరం,మే13,ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ గారి బత్తలపల్లి పర్యటన విజయవంతం కావాలని కోరుతూ, ధర్మవరం తెలుగుదేశం పార్టీ శ్రేణులు ధర్మవరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతపురం జిల్లాలో గత 60 ఏళ్లుగా ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, గృహ నిర్మాణంలో తదితర ప్రజాసేవలో విశేష కృషి చేసిన నేపథ్యంలో ఆర్డిటి సంస్థకు ఎఫ్.ఆర్.సి.ఏ పునరుద్ధరణ నిలుపుదల చేసిన సమయంలో,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు బిజెపి నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు శ్రీ నారా లోకేష్ గారి ప్రత్యేక చొరవతో కేంద్ర ప్రభుత్వానికి నచ్చజెప్పి,ఒప్పించి ఆర్డిటి సంస్థకు ఎఫ్.ఆర్.సి.ఏ పునరుద్ధరణలో కీలక పాత్ర వహించిన నారా లోకేష్ గారు రేపటి దినం బత్తలపల్లిలో గల ఆర్డిటి హాస్పిటల్ సందర్శన కోసం వస్తున్న శుభ సందర్భంగా నారా లోకేష్ గారి పర్యటనను విజయవంతం చేయుటకు ధర్మవరం నియోజకవర్గంలో గల తెలుగుదేశంపార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బత్తలపల్లి సర్కిల్ వద్దకు తరలివచ్చి లోకేష్ గారి పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పట్టణంలో గల పలు వార్డులలో నారా లోకేష్ గారి పర్యటన విజయవంతం కావాలని కోరుతూ తెదేపా శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించారు.

## పంచముఖి ఆంజినేయస్వామి విగ్రహం ప్రారంభం

అగళి, మే 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొమ్మానసపల్లి గేట్ వద్ద పంచముఖి ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. వేకువజామునుంచే స్వామికి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం హాజరైన భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## పూలే అంబేద్కర్ ప్రతిభ పురస్కారాలకు పేర్లు నమోదు చేసుకోండి

### బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ

పెనుకొండ మే 13 ప్రభాతవార్త



బిసివి అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అందించే 20252026 పూలే అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలకోసం పేర్లు నమోదు చేసుకోవాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గత 4 సంవత్సరాల నుండి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 500 మార్కులు పైన సాధించిన బీసీ ,ఎస్సీ,ఎస్టీ ముస్లిం ,క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు పూలే అంబేద్కర్ ప్రతిభా పురస్కారాలు అందిస్తూ సన్మానం చేయడం జరుగుతున్నది. కావున 2025 2026 విద్యా సంవత్సరం లో శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా 500 పైన మార్కుల సాధించిన బీసీ,ఎస్సీ ,ఎస్టీ ,ముస్లిం క్రిస్టియన్ వర్గాల చెందిన విద్యార్థిని విద్యార్థులు వారి పేరును, పదో తరగతి నందు సాధించిన మార్కులు, స్కూల్ పేరు, మండలం, మొబైల్ నెంబర్ లేదా కాంటాక్ట్ నెంబర్ తదితర వివరాలతో 2052026 నాటికి మీ పూర్తి వివరాలతో మీ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. క్రింది పేర్కొన్న మొబైల్ నంబర్లకు వాట్సాప్ ద్వారా మీవివరాలను సెల్నంబర్స్ 7013448669, 8374493427, 9440462217 కు మీ ఆధార్ కార్డు,మార్కుల లిస్టు, సెల్ నెంబర్,తల్లిదండ్రుల పేర్లు, కులం సర్టిఫికెట్, ఒక పాస్ ఫోటో, పంపాలని తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

### -ఘటనపై ఆరా, కుటుంబ సభ్యులకు ఓదార్పు



మృతురాలి తండ్రి వెంకటేష్ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మే 13 ప్రభాతవార్త

విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి పరామర్శిం చారు. ఇటీవల వెంకటేష్కుమార్తె పవిత్ర మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బాధితుడు వెంకటేష్ ఇంటికి వెళ్లిన వై.విశ్వేశ్వరరెడ్డి ఘటనపై ఆరాతీసి ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పార్టీ జోనల్ అధికార ప్రతినిధి కె.వి.రమణ, స్థానిక నాయకులు ఉన్నారు.

## గోవా తీరం చేరిన...మంత్రి సవితమ్మ సత్తా

- సవితమ్మ యువ సేన సంబరాలు
- గోవా బీచ్లో టీడీపీ జెండాతో కేరింతలు
- 13 మందిని వేసవి విడిదికి గోవా పంపిన....టీం సారథి నిమ్మల శ్రీధర్



సముద్రం ఒడ్డున సవితమ్మ జెండాతో తెలుగు తమ్ముళ్లు

గోరంట్ల, మే 13 ప్రభాతవార్త

2024లో జరిగిన ఎన్నికల్లో తెదేపా కోసం కష్టపడి పని చేసిన యువతకు వేసవి విడిది దొరికింది. మంత్రి సవితమ్మ కోసం గోరంట్ల మండల కేంద్రంలో ముమ్మర ప్రచారం చేసి, తెదేపా గెలుపులో భాగస్వాములు అయిన తెదేపా యువతకు మంత్రి సవితమ్మ అభినందించారు. ఇందులో భాగంగా 13 మంది యువతకు వేసవి విడిదికి గోరంట్ల నుండి తన టీంను నిమ్మల శ్రీధర్ గోవాకు పంపించారు. తెదేపా పార్టీ కోసం కష్టపడిన వీరికి తన సొంత నిధులతో గోవా పంపారు. అదే విధంగా గోవాలో ఎటువంటి చెడు దారిలో వెళ్లకుండా, మంచి విందు చేసి ఆనందంగా గడిపి, సముద్రం అలల్లో కేరింతలు కొట్టి జాగ్రత్తగా తమ గ్రామానికి క్షేమంగా తిరిగి రావాలని తగు జాగ్రత్తలు చెప్పి నిమ్మల శ్రీధర్ పంపించడం విశేషం. గోవా వెళ్లిన తెదేపా యువత తెదేపా, మంత్రి సవితమ్మ జెండాలు పట్టుకుని సముద్రపు అలల్లో కేరింతలు కొడుతూ 2024 నాటి తెదేపా గెలుపు సంబరాలు గోవాలో జరుపుకున్నారు.

## నాగలమడక బ్యారేజ్కు నీళ్లు వదిలితే పరిటాల సునీతమ్మను నేనే సన్మానిస్తా

### - తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

పావగడ, మే 13 ప్రభాతవార్త

నాగలమడక బ్యారేజ్కు కృష్ణా జలాలు వదిలితే రాప్తాడు, పావగడ నియోజకవర్గాల్లో కొన్ని గ్రామాలలో అంతర్ జలాలు పెరిగి అక్కడ ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని అనేక రైతు కుటుంబాలు బాగుపడతాయని నాగలమడక బ్యారేజ్కు నీటిని వదిలితే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునితమ్మను నేనే సన్మానిస్తానని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. నాగలమడక బ్యారేజ్లో నీళ్లు లేక పూర్తిగా ఎండిపోవడంతో మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప కేంద్రమంత్రి కుమారస్వామికి, చిత్తదుర్గం ఎంపీ గోవిందకారజోళకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్చించి నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఇందుకు ప్రతిచర్యగా స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సవితమ్మ,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథిలతో కలిసి నాగలమడక బ్యారేజ్కు నీటిని విడుదల చేసేందుకు వారితో చర్చిస్తానన్నారు. ఇందులో భాగంగానే పావగడలోని ఓ వివాహానికి హాజరైన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ ..రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు పావగడ ఎమ్మెల్యే హెచ్వి వెంకటేష్కు మంచి పరిచయాలు ఉన్నాయని పావగడ ఎమ్మెల్యే మనసు పెడితే త్వరలోనే నీటిని విడుదల చేయవచ్చన్నారు. హంద్రినీవా ప్రాజెక్టు ద్వారా ఉత్తర పినాకిని నదికి నీరు వదిలితే రెండు నియోజకవర్గాల రైతులు బాగుపడతారన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు ఈ సమావేశంలో జెడిఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కే ఎం తిమ్మరాయప్ప ,తాలూకా అధ్యక్షుడు ఎన్ ఎ ఈరణ్ణ, బలరామరెడ్డి తదితరులు ఉన్నారు.

## భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ , హాజరైన పోలీసు అధికారులు

పుట్టపర్తి, మే 13, ప్రభాతవార్త

ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పుట్టపర్తి పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సి న భద్రతా ఏర్పాట్లపై బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సెక్టార్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సత్యసాయి విమానాశ్రయం పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సి న బందోబస్తు చర్యలు, కాన్వాయ్ రూట్లలో అమలు చేయాల్సి న భద్రతా ఏర్పాట్లు, సభా ప్రాంగణంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి కాన్వాయ్ ప్రయాణించే మార్గాలను ముందస్తుగా పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. వీఐపీ, వీవీఐపీ వాహనాలు, ప్రజల వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సభా ప్రాంగణంలోని ప్రవేశ ద్వారాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం సభ ప్రాంగణంలో వేదిక ఏర్పాట్లు, వివిఐపి, వీఐపీ, ఎంట్రీ, పార్కింగ్ ప్రాంతాలు, భారీకేడ్లు , ట్రాఫిక్ నియంత్రణ భద్రత పరమైన ఏర్పాట్లును పరిశీలించారు. సభా ప్రాంతంలో విఐపి లు మరియు పబ్లిక్ కు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈనెల 14న, గురువారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మంత్రి పర్యటనపై బుధవారం కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానం ద్వారా మధ్యాహ్నం 2.50 గంటలకు శ్రీ సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం కాన్వాయ్ ద్వారా రోడ్డు మార్గాన బత్తలపల్లి లోని ఆర్ డి టి హాస్పిటల్ లో జరిగే కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా భద్రత ,ట్రాఫిక్ నియంత్రణ , కాన్వాయ్ మార్గం, విధులు నిర్వహించే సిబ్బంది రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అంకిత, డీఎస్పీలు నరసింగప్ప, శివన్నారాయణస్వామి, కేవీ మహేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బిసి ఐ వెంకటేశ్వర్లు, సీఐలు, ఎస్ఐలు మరియు సంబంధిత సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలను పాటించని కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోండి - డిఇఓ ఎం.ప్రసాద్‌బాబు

అనంతపురం న్యూటౌన్, మే 13 ప్రభాతవార్త

జిల్లాలోని కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న అంశాలపై జిల్లా విద్యాశాఖాధికారి ఎమ్.ప్రసాద్ బాబు తీవ్రంగా స్పందించారు. ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనం, విద్యార్థి సంఘాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా జిల్లాలోని అందరి డిప్యూటీ ఈఓలు, మండల విద్యాశాఖాధికారులకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, అధికారులకు జారీ చేసిన ముఖ్యమైన ఉత్తర్వులు ఫీజుల వివరాలు బోర్డుపై పెట్టాలిప్రతి ప్రైవేట్ పాఠశాల తమ పూర్తి ఫీజుల వివరాలను, ఉపాధ్యాయుల విద్యార్హతలను, వారి అనుభవాన్ని పాఠశాల నోటీస్ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జూలై 12, 2026 వరకు పాఠశాలల్లో ఎలాంటి కొత్త అడ్మిషన్లు తీసుకోకూడదు. ముందస్తు అడ్మిషన్లు చేయడం పూర్తిగా చట్టవిరుద్ధం. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, బోధనేతర సిబ్బంది ఎవరూ కూడా అడ్మిషన్ల కోసం ఎలాంటి కాన్వాసింగ్ లేదా మార్కెటింగ్ పనులు చేయకూడదు. ఎలాంటి అనుమతులు లేకుండా స్పెషల్ బ్యాచ్‌ల పేరుతో తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేయడం తగదు. పాఠశాల లోపల పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు అమ్మడం చట్టవిరుద్ధం. తల్లిదండ్రులు తమకు నచ్చిన చోట వీటిని కొనుగోలు చేసే పూర్తి స్వేచ్ఛ ఉంది. ఈ ఆదేశాలను ఉల్లంఘిం చి, ముందస్తు అడ్మిషన్లు చేసినా లేదా పాఠశాలల్లో వ్యాపారాలు సాగించినా ఆయా విద్యాసంస్థల తాత్కాలిక గుర్తింపు పొడిగింపును తక్షణమే రద్దు చేస్తాము. తదుపరి తెలియజేయడమేమనగా, జిల్లాలోని డిప్యూటీలు, ఎంఈఓలు అందరూ తమ పరిధిలోని పాఠశాలలపై వెంటనే ఆకస్మిక తనిఖీ లు సర్‌ప్రైజ్ విసిట్స్ నిర్వహించాలి. అడ్మిషన్ రిజిస్టర్లను తనిఖీ చేయడంతో పాటు, అనుమతి లేని అదనపు సెక్షన్లు, ఇల్లీగల్ బ్రాంచ్లపై నిఘా పెట్టాలి. నిబంధనలు పాటించని స్కూళ్లపై తీసుకున్న చర్యల నివేదికను తక్షణమే జిల్లా కార్యాలయానికి సమర్పించాలని అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు ఆదేశించారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జె.సి



చెక్కులను అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మే 13 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా పలువురికి మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం తాడిపత్రి పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పం పిణీ చేశారు. ఇందులో భాగం గా 19 మందికి ముఖ్యమంత్రి సహా యనిధి కింద కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన 19,03,595 రూపాయల సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే వారికి అందచేశారు. సిఎంఆర్‌ఎఫ్ నిధి ద్వారా చెక్కులు అందడంతో లబ్ధిదా రులు సంతోషం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు తాడిపత్రి నియోజ కవర్గం వ్యాప్తంగా 545 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 4,13,47,361 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పంపిణీ చేశారు.

# పంపుడు స్టోరేజ్ కొరకు భూముల పరిశీలన

యాడికి, మే 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని కమలపాడు పంచాయతీ పరిధిలో నిర్వహించ తలపెట్టిన పంపుడు స్టోరేజ్ కొరకు అటవీశాఖ భూములకు సంబంధించి ప్రైవేటు ప్రభుత్వ భూములను ఆయా శాఖల అధికారులు పరిశీలించారు. ప్రాంతీయ అటవీశాఖ అధికారి నారప్ప, జిల్లా అటవీశాఖ అధికారి మోహన్ బాబు, జెన్‌కో శాఖ అధికారి ఆంజనేయులు, జిల్లా సర్వేయర్ రవి, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా పంపుడు స్టోరేజ్ కొరకు కావాల్సిన భూములను పరిశీలించి కొండల్లోని రాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో పాటు సచివాలయ సర్వే మౌలాలి, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన సామాజిక కార్యకర్త - అత్యవసర చికిత్సకు తరలింపు




అనారోగ్యంతో బాధపడుతున్న అనాథ వృద్ధురాలికి అండగా నిలిచిన పాత్రికేయుడు జంబు నాథ్

బళ్ళారి, మే 13 ప్రభాతవార్త :

నగరంలో మానవత్వాన్ని చాటే సంఘటన ఒకటి చోటుచేసుకుంది. అనారోగ్యంతో బస్టాప్ వద్ద నిరాశ్రయ స్థితిలో బాధపడుతున్న ఓ వృద్ధురాలిని గమనించిన స్థానిక పాత్రికేయుడు, సామాజిక కార్యకర్త ఎం. జంబు నాథ్ వెంటనే స్పందించి ఆమెకు చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. బళ్లారిలోని బీమ్స్ ఆస్పత్రి ఎదురుగా ఉన్న బస్ స్టాప్ వద్ద గత వారం రోజులుగా ఓ వృద్ధురాలు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఎండలోనే పడి ఉండేది. ఆమె పరిస్థితిని గమనించినప్పటికీ పలువురు చూసి చూడనట్లు వెళ్లిపోతుండగా మంగళవారం ఉదయం అక్కడికి వచ్చిన పాత్రికేయుడు ఎం. జంబు నాథ్ వెంటనే స్పందించారు. మొదట 112 కు సమాచారం ఇచ్చిన ఆయన అనంతరం అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ పిలిపించారు. అదే సమయంలో ఈ విషయాన్ని స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ సభ్యురాలు, మాజీ మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడుకు తెలియజేశారు. సమాచారం అందుకున్న ఆమె కూడా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆ వృద్ధురాలని చికిత్స నిమిత్తం బీమ్స్ ఆస్పత్రికి తరలించి, ఎమర్జెన్సీ వార్డులో చేర్పిం చారు. ఆమెకు తక్షణ వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులకు రాజేశ్వర్ సుబ్బరాయుడు సూచించారు. పోలీసు విచారణ చేపట్టగా ఆ మహిళ కోలగల్లు గ్రామానికి చెందిన లక్ష్మీదేవిగా గుర్తించారు. ఆమె ఉప్పర సమాజం చెందిన వారిని తెలిసింది. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆమె రెండు కాళ్ళు, నడుము కు తీవ్ర గాలైనట్లు సమాచారం. అత్యంత బాధాకరమైన విషయం ఏంటంటే వృద్ధురాలు రోజుల తరబడి బస్టాప్ వద్ద సహాయం కోసం ఎదురు చూస్తున్నప్పటికీ ఎవరు ముందుకు రాకపోవడం బస్ స్టాప్ పరిసరాల పరిసరాల్లో ప్రతిరోజు వేలాది మంది రాకపోకలు సాగిస్తున్న, అక్కడి వ్యాపారులు, సిబ్బంది, బస్సు డ్రైవర్లు, కండక్టర్లు సైతం ఆమె పరిస్థితి పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన పాత్రికేయుడు జంబు నాథ్ చూపిన మానవత్వాన్ని స్థానిక ప్రజలు ప్రశంసిస్తున్నారు సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగా ఉందనే సందేహాన్ని ఈ సంఘటన మరోసారి గుర్తు చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# విద్యార్థులకు ఉద్యోగ కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## - ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్ కుమార్ డిమాండ్

రాప్తాడు, మే 13 ప్రభాతవార్త

అఖిల భారత యువజన సమాఖ్య రాప్తాడు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు ఎ.ధనుంజయ అధ్యక్షతన అనంత పురంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో నిర్వహించబడింది. ఈ సమా వేశానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, మాజీ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ, మాజీ జిల్లా నాయకులు ఎం.రమేష్, జి.నరేష్ తదితరులు ముఖ్యఅతి థులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి.సం తోష్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యో గాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రతి ఏడాది కోటి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభు త్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ నిరుద్యోగాన్ని మరింత పెంచుతోందని అన్నారు. రాష్ట్రంలోనూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఎట్ట నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయా లని డిమాండ్ చేశారు. ఉ ద్యోగం రాని ప్రతి నిరు ద్యోగ యువకుడికి నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు ఉపాధి అవకాశాల కోసం సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. వెనుక బడిన రా యల సీమ ప్రాం తంలో పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని, లేకపోతే యువతను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు. అనంతరం రాప్తాడు నియోజ కవర్గ నూతన కమిటి ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా ప్రసాద్ కార్యదర్శిగా ధనుంజయ ఉపాధ్యక్షులుగా చాంద్ బాషా వంశీ బాలాజీ కోశాధికారి హరీష్ నాయక్ 13 మంది కార్యదర్శి వర్గ సభ్యులు 53 మంది కౌన్సిల్ మెంబర్లతో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది..



ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు

# అనుమతులు లేని రక్త పరీక్ష కేంద్రం మూసివేత

తాడిపత్రిటౌన్, మే 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని యల్ల నూరు రోడ్డులో ఉన్న సూర్య రక్తపరీక్ష కేంద్రా న్ని బుధవారం జిల్లా డిఎంహెచ్ఓ అధికారులు మూసివేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిఎంహెచ్ఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డులో ఉన్న సూర్య రక్తపరీక్ష కేంద్రం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందినట్లు తెలిపారు. దీంతో తాము సూర్య రక్తపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో రక్త పరీక్ష కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెమో అధికారి ఈ.నాగ రాజు, డిప్యూటీ డెమో అధికారి లక్ష్మినారాయణ, డాక్టర్ సుమన్ పాల్గొన్నారు.




రక్త పరీక్ష కేంద్రాన్ని మూసివేసిన దృశ్యం

# రోడ్డు ప్రమాదం లో గాయపడిన వైస్సార్సీపీ కార్యకర్తను పరామర్శించిన ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు

అనంతపురం రూరల్, మే 13 ప్రభాతవార్త:

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ పంతులు కాలనీవైయస్సార్ సిపి కార్యకర్త వడ్డే సనప రాజు భార్య మాలతి ఆటోలో వస్తుండగా కారు ఆటోకు యాక్సిడెంట్ జరిగినది ఆటోలో ఉన్న వైఎస్ఆర్సిపి కార్యకర్త వడ్డే సనప రాజు మాలాతి కు గాయాలు తగిలి ఆటో డ్యామేజ్ అయినా విషయం సమాచారం తెలుసుకున్న రుద్రంపేట పంచాయతీ పంతులు కాలనీ వైయస్సార్ సిపి కార్యకర్త ప్రభావతి భర్త ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు విషయం తెలుసుకున్న వైయ స్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు, పంతుల కాలనీ వైఎస్ఆర్సిపి కార్యకర్త వడ్డే సనప రాజు భార్య మాలతికి స్థానిక ఎంపీటీసీ మహబూబ్ బీ పరామర్శించి మనోధైర్యం చెప్పి అనంత వెంకట్రామిరెడ్డి ఆశీస్సులు, వైఎస్ఆర్సిపి పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి, వెంకట్రాముడు, జయమ్మ, నాగమణి, ప్రభావతి పాల్గొన్నారు



గాయపడిన వైఎస్ఆర్సిపి కార్యకర్తను పరామర్శిస్తున్న దృశ్యం

# జలధార జలహారతి పనులను పరిశీలించిన పిడి



ఉపాధి పనులను పరిశీలిస్తున్న పిడి

యల్లనూరు, మే 13 ప్రభాతవార్త

మండలంలోని సింగవరం, మేడికుర్తి, యల్లనూరు గ్రామాల్లో జరుగుతున్న జలధార జలహారతి పనులతో పాటు ఉపాధి పనులను బుధవారం పిడి సలీంబాష పరిశీలించారు. ఈ సందర్భంగా పిడి కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం ఎన్ని మీటర్లు ఒకరికి ఇచ్చారో ఆ ప్రకారం పనులు చేయాలన్నారు. మస్టర్‌లో ఎవరి పేరు ఉంటేనే వారు మాత్రమే పనులకు వెళ్ళాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంది కాబట్టి ఉదయాన్నే వచ్చి పనులు పూర్తి చేసుకోవాలన్నారు. జలధార జలహారతి కార్యక్రమంలో భాగంగా చెరువు పూడికతీత పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ ఓబిరెడ్డి. ఈసీ సత్యబాబు. టెక్నికల్ అసిస్టెంట్లు ప్రసాద్, కుళ్లాయిస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, నరేంద్ర, హరికుమార్, పురుషోత్తం, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



సిద్ధార్థ నగర్ ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి

బళ్లారి, మే13 ప్రభాతవార్త :

ప్రజలకు మెరుగైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. బుధవారం బళ్లారి నగరంలోని 21వ వార్డు పరిధిలోని సిద్ధార్థ నగర్ కాలువ సమీపంలోని నివాస ప్రాంతాన్ని ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితి, తాగునీటి కొరత, విద్యుత్ స్తంభాలకు కనెక్షన్ల లేమి, వీధి దీపాల సమస్యలు, కాలువల శుభ్రత ,పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత అధికా రుల ను వెంటనే అప్రమత్తం చేశారు. సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యత ఆధా రంగా వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో కాలువల శుభ్రత ,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నేరుగా తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చానల్ శేఖర్, పంపయ హిరే మఠ్, సోమన్న, పరశురాము, విజయలక్ష్మి, శేఖర్, శ్యామ్, వాణి, పంపన్న, పరశురా ముడు, హున్నప్ప తదితర స్థానిక నాయకులతో పాటు వీరేశ్, శివరా జ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# క్లాత్ మిత్రులకు శిక్షణ కార్యక్రమం.

అనంతపురం రూరల్, మే 13 ప్రభాతవార్త :

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచా యితీ పరిధిలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి ఆధ్వ ర్యంలో క్లాప మిత్రలకు మంగళ వారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వెంకట నాయుడు డి పి ర్ సి డిస్టిక్ కోఆర్డినేటర్ సౌజన్య అండ్ డి పి ర్ సి టీం వారు పాల్గొనడమైనది.



క్లాత్ మిత్రుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు.

# కాంతిలాల్ దండేను కలిసిన పంచాయతీ అభివృద్ధి అధికారులు.

అనంతపురం రూరల్, మే 13 ప్రభాతవార్త :

ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే ఐఏఎస్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి అధికారి మొదటి సారిగా కమిషనర్ పి ఆర్అండ్ ఆర్,డి, కార్యాలయమునకు విచ్చేసిన శుభ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచా యతీ కార్యదర్శిల సమాఖ్య తరుపున మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాం క్షలుతెల పడమైనది. మరియు కమీషనర్ ని కలిసి వారిని రీ కేటగిరీ కి సంబంధించిన విషయం ను త్వరగా చేయాలని కోరడమైనది, వారు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని కమీషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, ప్రధాన కార్యదర్శి రమేష్, కమిటీ సభ్యులు చిన్నం నాయుడు, నాగేశ్వరరావు, విజయ్ కుమార్ , నాగరాజు, సాయి రామ్, జామి రావు, అరుణ్ కుమార్, దాలి నాయుడు, పార్థ సారధి రెడ్డి, సురేష్ , డేనియల్, శంకర్ రావు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



కాంతిలాల్ దండేకు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం.

# మహమ్మదాబాద్‌లో కిశోరి వికాసంపై అవగాహన



. అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమడగూరు, మే 13 ప్రభాతవార్త

అమడగూరు మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలోని ఆర్డీటి కమ్యూనిటీ భవనంలోని బుధవారం అంగన్‌వాడి టీచర్ మొరింపల్లి బేబీ, ఆర్డీటి సంస్థ కోఆర్డినేటర్ వెంకటేష్ ఆధ్వర్యంలో కిశోరి వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది వేసవి సెలవుల సందర్భంగా గ్రామాల్లో 11 నుండి 18 సంవత్సరాల వయసు గల బాలబాలికల కోసం "కిశోరి వికాసం" కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని మే 1 నుండి జూన్ 9వ తేదీ వరకు ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలలు తమ జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం, అలాగే సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలుసుకోవాలని వివరించారు. ఇందులో భాగంగా "నా అవసరాలు – మన సవాళ్లు" అనే అంశంపై పిల్లలకు అవగాహన కల్పించారు. అలాగే పిల్లలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ హెల్ప్‌లైన్ 100 లేదా ఉమెన్ హెల్ప్‌లైన్ 181 నెంబర్లకు సమాచారం అందిస్తే తగిన సహాయం లభిస్తుందని వారు తెలిపారు.

# పేలుడు పదార్థాల గిడ్డంగిని పరిశీలించిన అధికారులు



పేలుడు పదార్థాల గిడ్డంగిని పరిశీలిస్తున్న అధికారులు

యాడికి, మే 13 ప్రభాతవార్త

యాడికి మండల పరిధిలోని పెన్నా, సాగర్ సిమెంట్స్ కర్మాగారాల పరిధిలో వున్న పేలుడు పదార్థాల గిడ్డంగిని బుధవారం అగ్నిమాపక దళ అధికారి మోహన్‌బాబు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, ఎస్ఐ గోపాల్ ఆధ్వర్యంలో పరిశీలించారు. గనులకు సంబంధించి పేలుడు పదార్థాల పట్ల కార్మికులు గాని అధికారులు గాని తీసుకుంటున్న జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు. వీటిని ఉపయోగించే సందర్భంలో ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అడిగి తెలుసుకుని అనంతరం వారికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డితో పాటు ఆయా కర్మాగారాల అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాశ్రేయస్సు కోసం నిరంతర కృషి

## - గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ



దేవాలయాల నిర్మాణానికి పూజలు చేస్తున్న కత్రిమల ప్రభాకర్‌చౌదరీ.

పామిడి, మే 13 ప్రభాతవార్త

ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామని గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్ చౌదరీ పేర్కొన్నారు. మండల పరిది లోని రామ గిరి ఎగువతండా గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవా లాల్ మహరాజ్, శ్రీ మారెమ్మతల్లి దేవాలయాల నవనిర్మా ణానికి బుధ వారం గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాక ర్‌చౌదరీ గ్రామస్థులతో కలిసి పూజలు చేశారు. ఆలయాల అభివృద్ధికి చేయూ తనందిస్తామని తెలిపారు. ఇక్కడ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్, శ్రీ మారె మ్మతల్లి దేవాలయాలను నిర్మిస్తేండటం గొప్ప పుణ్యకార్యం అన్నారు. గ్రామ స్థుల సేవాభావం పలువురికి ఆదర్శం అంటూ దేవాలయాల నిర్మాణానికి రూ.5 వేల విరాళాన్ని అందజేశారు. ప్రతిఒక్కరూ సేవా దృక్ప దంతో ముందుకు సాగుతూ సమాజాభివృద్ధికి పాటుపడాలని కత్రిమల ప్రభాకర్‌చౌదరీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరమ్మ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు



సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నాయకులు

తాడిపత్రిటౌన్, మే 13 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ తల్లి కె.గౌరమ్మ సంస్మరణ కార్యక్రమాన్ని కర్నూలు జిల్లా మొలగనపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని గౌరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.ఎల్. రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. పెద్దయ్య, తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, పట్టణ సహాయ కార్యదర్శి శ్రీరాములు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు. గౌరమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమె ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు.

# ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయంలో చోరీ

## - చోరీ చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్
## - పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆలయ సిబ్బంది

కదిరి, మే 13 ప్రభాతవార్త

కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయంలో చోరీ జరిగింది. అమ్మవారికి అలంకరించిన 100 గ్రాముల వెండి కిరీటం 100 గ్రాముల వెండి గొడుగులు చోరీ అయ్యాయి. చోరీ చేసిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి కారులో వచ్చిన ఒక వ్యక్తి అమ్మవారి వస్తువులను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయంపై ఆలయ సిబ్బంది కదిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా ఆరు నెలల క్రితం ఆలయ ఈవో అమ్మవారి వస్తువులను చోరీ చేస్తూ పట్టుబడ్డాడు. వరుసగా ఆలయంలో చోరీలు జరుగుతుండడంతో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**CHANGE OF SURNAME**

I, SATYANARAYANA GULYAPALYAM (old name) S/o GULYAPALYAM RANGANAYAKULU residing at 12-437, Sai Nagar 3rd Cross, Anantapur Ananthapuramu 515001 A.P. Changing my name from **SATYANARAYANA GULYAPALYAM** (old name) to **SATYANARAYANA GULYAPALYAM MADINENI** (new name). Hence forth, I am being **SATYANARAYANA GULYAPALYAM MADINENI** for all transactions

**CHANGE OF NAME**

I BHATTI NAVHEED AHAMMED (OLD NAME) S/O BHATTI NISAR AHAMAD H.NO. 26-4-1136 A, RTC COLONY, HINDUPUR SRI SATHYA SAI DISTRICT (AP) CHANGING MY NAME FROM **BHATTI NAVHEED AHAMMED** [OLD NAME] TO **BHATTI NAVHEED AHAMAD** [NEW NAME]. HENCE FORTH I AM BEING CALLED AS **BHATTI NAVHEED AHAMAD** FOR ALL PURPOSES.

**CHANGE OF NAME**

I. BHATTI NISHAR AHAMMAD [OLD NAME] S/O BHATTI YUSOOF SAHEB H.NO. 26-4-1136 A, RTC COLONY, HINDUPUR SRI SATHYA SAI DISTRICT [AP] CHANGING MY NAME FROM **BHATTI NISHAR AHAMMAD** [OLD NAME] TO **BHATTI NISAR AHAMAD** [NEW NAME]. HENCE FORTH, I AM BEING CALLED AS **BHATTI NISAR AHAMAD** FOR ALL PURPOSES.

**CHANGE OF NAME**

I, SHEKE JILAN (OLD NAME) S/O SHEK EBRAHIM (old name), D.NO.19-3-283, BHAVANI NAGAR, ANANTAPUR-515001 ANANTAPUR (DIST) ANDHRA PRADESH. CHANGING MY NAME FROM **SHEKE JILAN** (OLD NAME) TO **SHAIK JILAN** (NEW NAME) AND **FATHER NAME SHEK EBRAHIM** (old name) to **SHAIK IBRAHIM** (new name) HENCEFORTH, I AM BEING CALLED AS **SHAIK JILAN S/o SHAIK IBRAHIM** FOR ALL PURPOSES.

04ATP13_04ATP13.qxd 13-05-2026 PM 11:19 Page 1



# "మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన సాధించాలి"

## మహిళా సంఘాల యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ - చంద్రబాబు చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం - నెక్ ఆధ్వర్యంలో ఫాస్ట్ ఫుడ్ బండ్ల పంపిణీ



యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని



వడ్డీ లేని రుణాల చెక్కును అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 13, ప్రభాతవార్త:

ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒక మహిళ వ్యాపారవేత్తగా ఎదిగి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం తీసుకురావాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పిలుపునిచ్చారు. బుధ వారం ప్రజావేదికలో సెర్ప్ పీడీ శైలజ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మహిళా సంఘాల యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళ లతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం నియోజక వర్గంలోని 209 మంది గ్రామ సంఘాల (వీఓఏ) యానిమేటర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభు త్వ హయాంలో మహిళా సంఘాలకు అందాల్సి న స్త్రీనిధి రుణాలు రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి కుటుం బం నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. దేశంలో మహిళా సంఘాల ఏర్పాటు ద్వారా ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పొదుపు, ఆర్థిక క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. అవసరం లేని ఖర్చులను తగ్గించి పొదుపు అలవాటు పెంపొందించు కోవాలని మహిళలకు సూచించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఇప్పటివరకు మహిళా సంఘాలకు సుమారు రూ.200 కోట్ల రుణాలు అందించామని, వాటిని భవిష్యత్తులో రూ.500 కోట్లకు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

మహిళా సంఘాల యానిమేటర్లకు అందిస్తున్న స్మార్ట్ ఫోన్లు ప్రజాసేవకు ఉపయోగ పడాలని, పిల్లల వినోదం కోసం కాకుండా బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సమన్వయంతో ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిం దని, మహిళా సంఘాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. అనంతరం కంబదూరు, కుందుర్పి, శెట్టూరు మండలాలకు నెక్ (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ) ఆధ్వర్యంలో ఉచితంగా అందించిన ఎగ్ కార్ట్ ఫాస్ట్ ఫుడ్ బండ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ బండ్లు మహిళల జీవనోపాధి అభివృద్ధికి దోహదపడతా యని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్ గొల్ల వెంకటేశులు, కంబదూరు శ్రీరాములు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# చోద్యం చూడకుండా తాగునీటి సమస్యను పరిష్కరించండి

## - సత్యసాయి నీటి సరఫరా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
## - జిల్లా అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, మే 13 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని గత పక్షం రోజులుగా వివిధ మండలాల్లో నీటి సరఫరాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తోందిగాని సమస్య పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం లేదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వాపోయారు. బుధవారం ఆయన తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ, సత్యసాయి తాగునీటి పథకం జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని బెలుగుప్ప, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యల పరిష్కారానికై సత్యసాయి నీటి సరఫరా కార్మికులు సమ్మె చేస్తున్న కారణంగా తాగునీటి ఎద్దడి మరింత తీవ్రతరం అయిందన్నారు. సమస్య పరిష్కరించడానికి ఇప్పటివరకు ప్రభుత్వ యంత్రా ంగం ప్రయత్నం చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని దీంతో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోం దన్నారు. వేసవి కావడంలో ప్రజల తోపాటు పశువులకు కూడా తాగునీటికై తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయని అధికారులకు వివరించడం జరిగిందన్నారు. సమస్య పరిష్కారానికి రెండు రోజుల్లో అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి వివరించారు.

# రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని యల్లమ్మ తల్లి దేవతను కోరుకున్నా

## - పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి

అనంతపురం కల్చరల్, మే 13 ప్రభాతవార్త

ఉరవకొండ మండలం జేరుట్ల రాంపురం గ్రామంలో నిర్వహించిన యల్లమ్మ తల్లి ఊరి జాతర వేడుకలకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి డ్రైవర్ రాము ఆహ్వానం మేరకు జెరుట్ల రాంపురం గ్రామంలోనీ రాము తండ్రి సూర్యనారాయణ, సువర్ణమ్మ నివాసానికి విచ్చేసి వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ప్రజలకు సుపరిపాలన అందించాలని మొక్కుకున్నట్లు ఆయన తెలియ జేశారు. అంతకు ముందు గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, యల్లమ్మ తల్లి దేవాలయాలను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, రాము కుటుంబ సభ్యులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి

పుట్టపర్తి(కలెక్టరేట్), మే 13, ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా నూతన జెడ్పీ సీఈఓ గా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి బుధవారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ను మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌కు మొక్కను అందజేసి గౌరవపూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధి, పరిపాల నాంశాలపై కలెక్టర్ ఆమెకు పలు సూచనలు చేశారు.



కలెక్టర్ కు మొక్కను అందజేస్తున్న జడ్పీ సీఈవో విజయలక్ష్మి

# పెద్దపప్పూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిఅర్బన్, మే 13 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం జె.కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి దృష్టికి పలువురు పలు సమస్యలు తీసుకురాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, తదితరులు వున్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# నేడు అనంతకు మంత్రి నారాలోకేష్ రాక

**మొదటి పేజీ తరువాయి...** ప్రభాకర్ చౌదరి వర్గం చెడు ప్రచారం చేస్తోందని పార్టీలో తనకు సహకరించడం లేదని ఏదో ఒక నెపం నాపై వేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్రుగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో మంత్రి నారాలోకేష్ అనంతపురం పర్యటనలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొంటుండటం చర్చనీయాంశంగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో అనంతపురం అర్బన్‌లో కూడా పార్టీ బలోపేతం చేసేందుకు, నేతల మధ్య విభేదాలను పరిష్కరించేందుకు కార్యకర్తలను ఉత్సాహ పరిచేందుకు మంత్రి నారాలోకేష్ అనంతపురంకి వస్తున్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. గురువారం రాత్రి అనంతపురంలో బసచేసి, శుక్రవారం కూడా టిడిపి ముఖ్య నాయకులను కలసుకునే అవకాశం కనిపిస్తోంది. శుక్రవారం పుట్టపర్తిలో యుద్ధ విమానాల విడిభాగాల ఫ్యాక్టరీ సంస్థకు శంఖుస్థాపన చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తదితర ముఖ్యులు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాలోకేష్ కూడా అనంతపురంపర్యటన ముగించుకుని శుక్రవారం పుట్టపర్తిలో జరిగే సీఎం సభలో పాల్గొనే అవకాశం కనిపిస్తోంది.

# ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేసిన ఘనత నారా లోకేష్‌దే

**మొదటి పేజీ తరువాయి...** వినాసక పాలనలో అనేక సంఘటనలు రాష్ట్రంలో చూశామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. వ్యవస్థల్ని ధ్వంసం చేసి..రాష్ట్రాన్ని నాశనం చేశాడన్నారు. కూటమి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం కొన్ని నెలలకే ఈ పరిస్థితిని చక్కదిద్ది.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారన్నారు. మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు వంటివి చేశారన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నారని.. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 3సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారన్నారు. పాఠశాల ప్రారంభమైన రోజే ప్రతి విద్యార్థికి 15వేలు తల్లికి వందనం అందిస్తున్న ఘతన కూటమి ప్రభుత్వానికి, మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. స్త్రీ శక్తి కింద 65కోట్ల ప్రయాణాలు మహిళలకు ఉచితంగా అందించారన్నారు. దివ్యాంగ శక్తి ద్వారా దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణ అవకాశం కల్పించామన్నారు. 436కోట్లు ఆటో డ్రైవర్లకు సాయం చేసినట్టు చెప్పారు. పీ4 ద్వారా 2లక్షల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చారన్నారు. 23నెలల కాలంలో 5లక్షల 50వేల ఇళ్లు పేదలకు అందించామన్నారు. జగన్ అమరావతిని నాశ నం చేయాలని చూశాడని.. ఇప్పుడు కూటమి వచ్చాక 50వేల కోట్లతో అమరావతిలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. చాలా భవనాలు త్వరలోనే పూర్తవుతాయన్నారు. కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాకు గత టీడీపీ ప్రభుత్వంలో కియా పరిశ్రమను తీసుకొచ్చారని.. దీనికి అనబంధం ఎన్నో కంపెనీలు వచ్చి.. పెనుకొండ ప్రాంతం ఆటోమొబైల్ హబ్ గా మారిందన్నారు. గతంలో జగన్ ని చూస్తే పెట్టుబడుదారులు భయపడి పారిపోయే వారని.. ఇప్పుడు సీబీఎన్ అనే బ్రాండ్ తో మంత్రి లోకేష్ పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. 23నెలల్లో 24లక్షల కోట్ల పెట్టుబడులు, 20లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా యుద్ధ విమానాలు తయారు చేసే పరిశ్రమ జిల్లాలో ఏర్పాటవుతోందన్నారు. దానికి శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి రాష్ట్ర కమిటీ సభ్యులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, సిమెంట్ పోలన్న, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అర్షదుల్లా, క్లస్టర్ ఇంచార్జ్‌లు సరిపుటి రమణ, సాకే లక్ష్మీనరసింహ, డిష్ నాగరాజు, వన్నూరప్ప, రాజారావు, పొట్లూరి కేశవ నాయుడు, కాయగూరల శ్రీధర్, దళవాయి రమాదేవి, గోపాల్ గౌడ్, చేపల హరి, టిడిపి జిల్లా మీడియా కో ఆర్డినేటర్ దబ్బర కుమారస్వామి నాయుడు, మాజీ కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి నాయకులు మోహన్ కుమార్, కురుబ నారాయణస్వామి, నెట్టెం బాలకృష్ణ, బిల్డర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే కురుబల ఉన్నతి సాధ్యం

## బీరయ్య స్వామి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మంత్రి సవిత



బీరయ్య స్వామి ప్రత్యేక పూజలలో మంత్రి సవిత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

పెనుకొండ, మే 13 ప్రభాతవార్త

టీడీపీతోనే కురుబల ఉన్నతి సాధ్యమని,ఆ సామాజిక వర్గీయులకు రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు కూడా అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు నాయు డుతోనే వచ్చిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకోగలరని, కురుబ సామాజిక వర్గీయులు తమ బిడ్డలను ఉన్నత విద్య అభ్యసించేలా ప్రోత్సాహించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు అందజేయనున్నట్లు తెలిపారు. బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో బుధవారం జరిగిన శ్రీకామ్రవతీ సమేత బీరయ్య స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యతోనే కురుబ లు ఉన్నత స్థానాలకు చేరుకోగలరన్నారు. అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి, బీసీలకు అండగా నిలిచారన్నారు. తన తండ్రి, మాజీ మంత్రి సంజీవరెడ్డిగారి రామచంద్రారెడ్డిని అన్న ఎన్టీఆర్ రాజకీయంగా ప్రోత్సహించారన్నారు. ఎమ్మెల్యే టిక్కెటివ్వడమే కాకుండా మంత్రిగా అవకాశాలు ఇచ్చారన్నారు, అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్లో ఎన్నో శాఖలకు మం త్రిగా పనిచేసిన ఘనత తన తండ్రిదన్నారు.

టీడీపీ ప్రభుత్వాలతో అండద ండలతోనే కురుబ సామాజిక వర్గానికి చెందిన తన తండ్రికి ఇంతటి గౌరవం లభించిందన్నారు. టీడీపీలో పనిచేసే ప్రతి కార్యకర్తకూ పదవులు వెతుక్కుంటూ వస్తాయని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలకు ఇచ్చిన హామీలను అమలుచేస్తూ వస్తోందని మంత్రి సవిత తెలిపారు. భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా శాశ్వత జీవో జారీచేశామన్నారు. తిరుపతిలో కాంస్య విగ్రహ ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో స్థలం మంజూరైందన్నారు. త్వరలో గుడికట్ల పూజారులకు గౌరవ వేతనాలు అందించనున్నామన్నారు. కాకులపాడు బీరయ్య దేవస్థానం నిర్మించిన నిర్వా హకులకు మంత్రి సవిత అభినందించారు. గన్నవరం నియోజక వర్గ అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జరుపుతున్న కృషిని కొనియాడారు. విద్యలో రాణి స్తున్న కురుబ సామాజిక వర్గం విద్యా ర్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతకుముందు న శ్రీకామ్ర వతీ సమేత బీరయ్య స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి సవితకు, ఎమెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కాకులపాడు గ్రామస్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ ర్యాలీ నిర్వహించి, గజ మాలతో సత్కరించారు. ఆలయ ప్రతిష్టాపన సందర్భంగా బీరయ్య స్వామి దేవస్థానంలో మంత్రి సవిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి సవితను కురబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుబ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దేవం ద్రప్ప, పలువురు ప్రజాప్రతి నిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కురుబ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బాసటగా..!



బాధితులకు నిత్యావసరాలు,దుస్తులు అందిస్తున్న దాతలు

యాడికి(తాడిపత్రి), మే 13, ప్రభాతవార్త:

తమ ఇంటికి ఒకవైపు స్మశానవాటిక, మరోవైపు పందుల నిత్య సంచారం, ఇంకోవైపు ముక్కుపుటాలు అదిరిపోయేలా దుర్వాసన. ఇలాంటి వాతావరణంలో చిన్నపాక వేసుకొని అంకాలమ్మ వీధి చివరన జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాన్ని ఇటీవల చోటు చేసుకున్న విద్యుత్తు ప్రమాదం సర్వం కోల్పోయేలా చేసింది. ఇంటింటికి వెళ్లి పాచిపని చేసుకొని భర్తను, ఇద్దరు పిల్లలను పోషించుకునే నాగలక్ష్మి దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఇలాంటి దుస్థితిలో తాము అండగా ఉన్నామంటూ పలువురు దాతలు ఆ కుటుంబానికి చేయూతనిస్తున్నారు. అందులో భాగంగానే యాడికిలోని మౌలాలి మిత్ర బృందం బుధవారం ఆ బాధిత కుటుంబానికి బాసటగా నిలిచింది. రెండు, మూడు నెలలకు సరిపడా బియ్యం, బేడలు, దుస్తులు వంటి నిత్యావసరాలు, కొద్ది పాటి నగదును బాధిత కుటుంబానికి అందించి తమ ఉదారతను చాటుకున్నారు. మోహన్‌రెడ్డి, మౌలాలి, గొల్ల పెద్దయ్య, దస్తగిరి, నాగప్ప, ఈశ్వరయ్య తదితర దాతల దాతృత్వాన్ని ఆ కాలనీ వాసులు ప్రత్యేకంగా అభినందించారు. ఇంటి చుట్టూ దుర్వాసన ముసురుకున్న వాతా వరణంలో, చిన్న గుడిసెలో కటిక పేదరి కాన్ని అనుభవిస్తూ ఏళ్ల తరబడి ఆ కుటుంబం కాలం వెళ్లదీస్తున్నా పాలకులకు, అధికారులకు కనిపించకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ఆధారాలు న్నా ఏ ఒక్క ప్రభుత్వానికి కనీసం వీరికి కొద్దిగా జాగానిచ్చి, చిన్న ఇళ్లు నిర్మించి సాయపడా లనే ఆలోచన కలగక పోవడం విడ్డూరం.

# ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని

## గుద్దెళ్ళ గ్రామంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ - ఎస్ ఆర్ సీ సంస్థ సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్ర బాబు



వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, నాయకులు

కంబదూరు, మే 13, ప్రభాత వార్త

రెండు రూపాయల కిలో బియ్యంతో పేదల ఆకలిని తీర్చిన మహనీయుడు దివంగత నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు.కంబదూరు మండలం గుద్దెళ్ళ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే సురేంద్ర బాబు చేతుల మీదుగా బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఎస్ ఆర్ సీ ట్రస్ట్ నిధులతో వేముల గంగన్న చౌదరి జ్ఞాపకార్థం నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యేకు పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు స్వ చ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామంలో టీడీపి పార్టీ కోసం కృషి చేసిన వేముల గంగన్న చౌదరి సేవలకు గుర్తుగా ఆయన పేరుతో వాటర్ ప్లాంట్ ఏర్పా టు చేశామని చెప్పారు.అలాగే గ్రామ ప్రజల కోరిక మేరకు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన టీసీ మారెప్ప, పకీరప్ప, శారదాంబ, లక్ష్మీదే వమ్మ, హనుమంతరాయ చౌదరి పేర్లను ప్రజలకు ఉపయోగపడే విధంగా పలు అభివృద్ధి పనులకు నామకరణం చేస్తామని చెప్పారు. గుద్దెళ్ళ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, యల్లమ్మ ఆలయ నిర్మాణం పూర్తి, మరిమాకులపల్లి ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటి సమస్య పరిష్కారం, శ్రీరామి రెడ్డి ప్రాజెక్ట్ మోటార్ల మరమ్మతులకు నిధులు తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హక్కులపై స్వేత పత్రం విడుదల చేయాలి

## - వైసిపి జిల్లా అద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అద్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, మే 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అప్పులపైన, వైసిపి హయాంలో చేసిన అప్పుల పైన స్వేత పత్రం విడుదల చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల కాలంలోనే రూ.3.61 లక్షల కోట్లు అప్పులు చేశారని, సగటున రోజుకి రూ.5.23కోట్లు అప్పులు చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేస్తోందని ఆయన విమర్శించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఐదేళ్ల పాలనలో వైసిపి హయాంలో రూ.3.32 లక్షల కోట్లు మాత్రమే అప్పులు చేస్తే టిడిపి నేతలు రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. వైసిపి ఐదేళ్ల పాలనలో కూటమి 22 నెలల పాలనలో చేసిన అప్పులపై స్వేత పత్రాన్ని విడుదల చేస్తే ఎవరి హయాంలో ఎంత అప్పులు చేశారో బహిర్గతం అవుతుందన్నారు.

వైసిపి హయాంలో ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికి నేరుగా డిపిటి ద్వారా సాయం అందిందన్నారు. అయితే ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయకున్నా లక్షల కోట్లు అప్పులు చేస్తోందని, తీసుకొస్తున్న అప్పులు ఎక్కడికి వెళ్తున్నాయని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్నా రైతు సమస్యలపై కనీసం సమీక్ష కూడా నిర్వహించడం లేదన్నారు. హంద్రీనీవా కాలువను 11వేల క్యూసెక్కుల సామర్థ్యంతో విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా అమరావతి చంద్రబాబుకు క్రెడిట్ కార్డుగా మారిందని విమర్శించారు. అమరావతి మాత్రమే కాకుండా వెనుకబడిన ప్రాంతాల వైపు కూడా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చూడాలని ఆయ న సూచించారు. జిల్లాలో ఎండిపో తున్న పంటలకు రక్షణ తడులు అందించి ఆదు కోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ, బకాయిలతోపాటు ఫీజు రీయెంబర్స్ మెంట్‌ను చెల్లించాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 70కిపైగా రైతు కుటుంబాలకు 7 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిం చాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా వైసిపి హయాంలో అనంతపురం నగరం మీదుగా చేపట్టిన నాలుగు లైన్ల రహదారి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణపు పనులు దాదాపు పూర్తి అయ్యాయని, పెండింగ్‌లో ఉన్న టవర్‌క్లాక్ సర్వీస్ రోడ్డు, సప్తగిరి సర్కిల్ అభివృద్ధికి రూ.40 కోట్లు ప్రత్యేకంగా మంజూరు అయ్యా యని, ఆ పనులు చేపట్టి కేంద్రం విడుదల చేసిన నిధులు వెనక్కి వెళ్లకుండా చూడాలని ఆయన సూచించారు. జిల్లాలోని సమస్యలపై మంత్రులు, అధికారులు సమీక్ష నిర్వహించాలని ఆయన సూచించారు.

# ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులుగా తలుపుల సురేంద్రనాథ్



తలుపుల సురేంద్రనాథ్‌కు నియామకపత్రం అందచేస్తున్న టిజి వెంకటేష్

తాడిపత్రిఅర్బన్, మే 13 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా తాడిపత్రి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తలుపుల సురేంద్రనాథ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కర్నూల్‌లో టీజీ వెంకటేష్ నివాసంలో అనంతపురం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో తాడిపత్రి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సురేంద్రనాథ్‌ను ఎంపిక చేశారు. మిగతా కార్యవర్గ సభ్యులను త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నారు. తనను ఎంపిక చేసిన ఆర్యవైశ్య సంఘం పెద్దలు టీజీ వెంకటేష్, రాష్ట్ర అధ్యక్షులు నీలూరి లక్ష్మయ్యలతో పాటు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయ కులకు సురేంద్రనాథ్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన సురేంద్రనాథ్‌కు తాడిపత్రి ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి జయవరం అశ్వత్థ రంగయ్య, ఉపాధ్యక్షులు వంకదారి రాజా, కార్యవర్గ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులు టీజీ వెంక టేష్‌తో పాటు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏ డి ఏ) యుద్ధ రక్షణ తయారీ కంపెనీ ఏర్పాటు గొప్ప వరం

**మొదటి పేజీ తరువాయి...** సూపర్ క్రూయిజ్ సామర్థ్యాలతో కూడిన మల్టీ రోల్ కాంబాట్ ప్లాట్‌ఫామ్ అభివృద్ధిలో భాగంగా స్వదేశీ కార్యక్రమాలు దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నాయని పేర్కొన్నారు. "డ్రోన్ సిటీ – ఏపీ" రూపకల్పనతో రాష్ట్రం రక్షణ, డ్రోన్ పరిశ్రమల్లో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువస్తున్న ప్రధాన రక్షణ సంస్థలలో కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్, అమ్యూనిషన్ , ఎనర్జెటిక్స్ రంగంలో రూ.1430 కోట్ల పెట్టుబడితో 565 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుండగా, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) మిసైల్స్ డిఫెన్స్ సిస్టమ్స్ రంగంలో రూ. 489 కోట్లతో 500 మందికి ఉపాధి కల్పించనుంది. అలాగే హెచ్ ఎఫ్ సి ఎల్ సంస్థ రక్షణ కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగంలో రూ.1040 కోట్ల పెట్టు బడితో 970 మందికి ఉద్యోగ అవకాశాలు అందించనుండగా, ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ లిమిటెడ్ డిఫెన్స్ ప్రొపెల్లెంట్స్, వార్‌హెడ్స్ తయారీలో రూ. 500 కోట్ల పెట్టుబడితో 2050 మందికి ఉపాధి కల్పించనుందనీ తెలి యజేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో పాటు వేలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వారు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం పారిశ్రామికంగా, ఆర్థికంగా కొత్త దశలోకి అడుగుపెట్టబోతోందని పేర్కొన్నారు.